ఒంటరితనపు సంకెళ్ల నుంచి తప్పుకోవాలనే ఆమె కోరిక ఫలించిందా?

# పంజరం




'రావుగారూ!' హడావుడిగా వచ్చి పిలిచింది రాజ్యం. రావుగారు బాల్కనీలో వాలుకుర్చీలో కూర్చున్నారు. అక్కడినుంచి రోడ్డుమీద వచ్చేపోయే జనాన్ని చూస్తుంటే ఆయనకి కాలక్షేపం. ఆయన పలకలేదు.

రాజ్యానికి టైము లేదు. త్వరగా కాలేజీకి ఫోన్ చేసి లేట్ పర్మిషన్ పెట్టాలి.

ఆఖరి చెల్లెల్ని చూసేందుకు పెళ్లివారొస్తున్నట్టు మధ్యవర్తి కబురుచేశాడు.

కాలేజీలో ఇన్‌స్పెక్షన్ — చెప్పా చెయ్యకుండా మానేస్తే అసలే ప్రిన్సిపల్ చండశాసనుడు.

"రావుగారూ ఒక్కసారి మీ ఫోన్ చేస్తాను" ఆయన పలక్కపోయేసరికి రాజ్యం దగ్గరకెళ్లింది. ఆయన పక్కలు ఎగిరిపడుతున్నాయి. ఆమెకి విషయం అర్థమై ఒక్క ఉదుటున ఫోన్ డయల్ చేసింది. ఫామిలీ డాక్టర్ రావడం వంటవాడు పనివాడి సాయంతో హాస్పిటల్‌కి తరలించడం ఆయన బెంగుళూరు కొడుక్కి, కూతురికి టెలిగ్రాములివ్వడం, రాజ్యానికి ఊపిరి సలపలేదు.

రావుగారు పిల్లొచ్చేదాకా అహర్నిశలూ ఆయన్ని కంటికి రెప్పలా చూసి — వాళ్లొచ్చేదాకా అహర్నిశలూ ఆయన్ని కంటికి రెప్పలా చూసి — వాళ్లొచ్చాక తన ఇంట్లో అడుగుపెట్టింది.

'తనలాగే నా బ్రతుకూ పెళ్లీ పెటాకులూ లేకుండా తెల్లారి పోవాలనే అలా ప్లాన్ చేసిందమ్మా అక్క?'

చెల్లెలు మాలతి తల్లితో అంటున్న మాటలకి గుండె గూళ్లు కదిలాయి రాజ్యానికి — తను లేకపోతే తమ్ముడూ మరదలూ



వున్నారురా.

"ఏంటమ్మా సంగతి" వీలైంత మా-మూలుగా అడిగితే తల్లీ విష్టారమే.

"విన్నని లాభమేంటమ్మా రాజ్యం మావి దరిద్రగొట్టు బ్రతుకలు" రాజ్యానికి రెండ్రోజులుగా తిండీతిప్పలూ నిద్రా లేవే-మో ఎక్కడలేని నీరసమూ ముంచుకొచింది దానితో రవంత కోపమూ వచ్చింది.

''ఇంతకీ అసలు విషయం చెప్పావ్చుగా''

''నీకలాగే వుంటుందే — ఇంట్లోవాళ్లకం టే నీకా ముసలాడు ఎక్కువయ్యాడా — పెళ్లివారొచ్చేసమయానికి నువ్వులేవు. నీ తమ్ముడేదో అర్జంటు పనిమీద వెళిల్పోయా డు. మేమా రోగిష్టివాళ్లం. కోడలుపిల్ల చిన్నది. ఒక్కతే ఏం చేస్తుంది. వాళ్లు అలిగి వెళ్లిపోయారు''

''అదేంటమ్మా రావుగారిని అలాగంటా వు. మనకెంత సాయం చేస్తున్నారు. మనిం ట్లో పెళ్లిళ్లకీ పేరంటాలకి వాళ్ల ఇల్లు, ఫోను వాడుకుంటున్నాం. అలాంటిది ఆయనకి హార్ట్ ఎటాక్ వస్తే బిడ్డలు దగ్గర లేనప్పుడు సాయం చేస్తే తప్పా?''

''నీ తప్పొప్పులు ఎంచడానికి మేమెవరం గాని లోకం సంగతి ఆలోచించాలి'

రాజ్యం (మాన్పడిపోయింది.

నలభై ఏళ్లొచ్చినా తన పెళ్లి చేయకపోతే ఆమెమీద ఆధారపడి (బతుకుతుంటే లోక ం ఏమనుకుంటుందో అనే ఆలోచన అప్పుడే మయిందో.

ఒక రకమైన మొండితనం ఆవహించిం ధామెను. ఏం మాట్లాడకుండా వెళ్లిపోతున్న కూతుర్ని చూసి తం(డితో

''చూశారా ఎంత తెగించిందో...'' అం టున్న తల్లి మాటలు వినిపించనంత దూరా నికి పారిపోవాలన్పించి మొట్టమొదనటిసారి గా దిండులో తలదూర్చి కరువుతీరా ఏడ్చిం ది రాజ్యం.

○ ● ○

నాలుగు రోజుల తర్వాత రావుగారింటికి వెళ్తే ఆయన రెండు కళ్లమీదా చేతులు పెట్టుకుని పడక్కుర్చీలో పడుకునివున్నారు.

ఆమె మనసు ఆర్ద్రమైంది. ఆమె అడుగుల చప్పుడికి కళ్లు తెరిచారు. ''రా రాజ్యం కూర్చో. నీ మేలు మర్చిపోలేను. నువ్వు సమయానికి రాకపోయి వుంటే ఈపాటికి —

ఆయన గొంతు గాద్గదికమయింది.

''అంతమాట అనకండి సర్. నా. అవసరానికి నేనొచ్చాను. అంతే. ఆ సమయ ంలో వేరే ఎవరున్నా ఆమా(తం చేయకపో రు''

ఆయన గాఢంగా నిట్టూర్చారు.

వంటవాడు రెండు కప్పులతో పాలు తీసుకొచ్చి టీపాయ్ మీద పెట్టి వెళ్లిపోయా డు.

''మనిషి ఎంత ఒంటరో ఆలోచిస్తే చి(తమనిపిస్తుంది రాజ్యం. నా విషయమే చూడు. లోకం దృష్టిలో నా అంత అదృష్టవంతుడెవరూ లేదు. ముత్యాల్లాంటి బిడ్డలు. ఒకదు అమెరికాలో మరొకడు కెనడాలో ఇంజనీర్లు. ఒకదు బెంగుళూరులో డాక్టర్ కూతురు గొప్పింటి ఇల్లాలు. కాని అవసరానికి ఎవరున్నారు చెప్పు. ఏ ఒక్క కొడుకైనా వాళ్లకేం తుక్కవ. వాళ్లని తప్పు పట్టడం కాదనుకో. మా వాడు వచ్చాడు. 'నా దగ్గరకొచ్చి వుండిపోవచ్చుగా' అన్నాడు. ఆ పిలుపులో ఆర్ద్రత లేదు. కూతురొచ్చిం ది. ఒక ఏడ్పు ఏడ్చి వెళ్లిపోయింది భర్తతో. అమెరికా, కెనడా కొడుకులిద్దరూ ఫోన్లో మాట్లాడి తృప్తిపడి — పోనీ బెంగుళూరు వెళ్లిపోండి డాడీ' అని ఉచిత సలహా

పడేశారు.

రాజ్యం నోరువిప్పింది.

"పోనీ మీరు ఒంటరిగా వుండే బదులు.

..

"రాజ్యం — ఆర్ద్రత అంటే నీకీపాటికి బాగా తెలిసుండాలి. అది లేనిచోట నేనుండ లేని బలహీనుడిని.

ఆయన కంఠం వణికింది.

రాజ్యానికి మాత్రం రాత్రిళ్లు ఆయనన్న మాట వెంటాడుతూనే వుంది.

ఆర్ద్రత అంటే తెలిసే వుండాలి.

అవును తనకు తెలిసినట్టు ఎవరికీ తెలుస్తుంది.

ఇంట్లో వాళ్లకి తన జననత్వాలన్నీ ధారపోసింది. కాని వారినుంచి తానాశించిన ఆర్ద్రమైన పలుకు లేదు.

ఎవరికోసం చేస్తున్నట్టే వుంది వాళ్ల ధోరణి.

తల్లీ తండ్రీకూడా వాళ్లతో చేరడం.

తండ్రి సర్వీసులో వున్నప్పుడే సర్వీసు కమిషన్ పాసై జూనియర్ లెక్చరర్‌గా చేరింది. నలుగురాడపిల్లలు, కొడుకు తన తండ్రి సంతానం.

తండ్రి జీతం బొటాబటిగా సరిపోనివ్వ కుండా తల్లి అనారోగ్యం నాలుగేళ్ల ఆయువని వేళ్లని చన్నీళ్ల సాయం చేశాక జీవితంలో స్థిరపడొచ్చునని దమ్మిడీ కట్నం లేకుండా పెళ్లిచేసుకుంటానన్న కోలెక్చరర్ నిశ్చానికి సున్నితంగానే చెప్పింది.

కాని బాధ్యతలు అనుకున్నట్టు తండ్రికి అప్పచెప్పేందుకవలేదు. కారణం ఆయన రిటైర్మెంట్ వెంటనే పక్షవాతరోగి కావడం.

ఉద్యోగంలో చేరిన పెద్ద చెల్లెలు నీల సాయం దొరుకుతుందనుకుంటే చేరిన నెల్లాళ్లకే ఓ కుర్రాణ్ని వెంటపెట్టుకొచ్చి ప్రేమ ించుకున్నాం అంది.

వాళ్ల పెళ్లికి తనే పెద్ద కావలసి వచ్చింది. అనడానికి ప్రేమ పెళ్లేకాని పెట్టుపోతలకి

## వింతకోరిక



టాల్‌స్టాయ్ కోసారి అలా పక్షిలా ఎగరాలనిపించి ఇంటి వాకిలిముందు 17 అడుగుల గోడలు ఎక్కి తన రెండు చేతులూ చాచి పక్షి రెక్కల్లా ఆడిస్తూ ఎగరబోయి ధామ్మని క్రిందపడ్డాడు. మనిపోయివుంటే ఒక సాహితీవేత్తను కోల్పోయి వుండేవారంక దూ?

— అమ్మయుని రాజ్యశ్రీ

కట్నకానుకలకి అప్పు తప్పలేదు.

రెండో చెల్లెలు శారద అక్కగారి తోవనే నడవబోయి భంగపడడంతో ఉన్న పెంకుటిల్లు సగం అమ్మేసి దాని పెళ్లి అయిందని అనిపించేసరికి తాతలు దిగొచ్చారు.

రోజులు ఏళ్లు గడిచిపోతున్నా తన పెళ్లి మాట మరుగున పడిపోయింది. పురుడూ పుణ్యాలకి పుట్టింటికొచ్చే చెల్లెళ్లు పెట్టుపోతలు చాలవనే దెప్పుళ్లు — ఉద్యోగం వచ్చిన తమ్ముడు గుట్టుచప్పుడు కాకుండా పెళ్లిచేసుకొచ్చేయడం — తల్లీ తండ్రీ వాళ్లనే సపోర్టు చేయడం రాజ్యాన్ని మానసికంగా ఒంటరిదాన్ని చేశాయి.

ఎప్పుడైనా పనెక్కువై ఇంట్లో చికాకు పడితే అంతా ఏకమై తననే దుమ్మెత్తిపోస్తారు.

ఇంట్లోంచి బయటకు దారిలేదు.

తమ్ముడు అందొచ్చాడు కనుక వాళ్ల భుక్తికి లోటులేదు. కాని బాధ్యత తీసుకోకుండా సరదాకి ఖర్చుపెట్టుకుంటున్నా తల్లీ తండ్రీ అదేమని అనరు.

''ఏదో కుర్రతనం'' అంటుంటే ముల్లు గుండెల్లో దిగినట్టుంది తనకి. తన కుర్రతనం ఎలా జరిగింది.

ఉద్యోగంలో చేరినా ఏనాడూ కాంటీన్‌లో టిఫిన్ తిన్న పాపాన పోలేదు. ఒంటికి ఖరీదైన చీర కట్టలేదు. చిన్నమెత్తు బంగారం లేదు తన ఒంటిమీద. తనకి అలాగే నలభై వచ్చేశాయి. తమ్ముడు తప్పించుకుని తిరుగుతున్నాడు.

''ఆర్ద్రత అంటే నీకీపాటికి తెలుసుండాలి రాజ్యం''

○ ● ○

లోకం పోకడ తెలిసిన రావుగారు రాజ్యం మాటకి ఆశ్చర్యపోలేదు. ఆమె చేతిని ఆప్యాయంగా స్పృశించాడాయన.

ఆ చెయ్యి వణుకుతోంది.

అది బలహీనతవల్లో, వృద్ధాప్యంవల్లనో?

మర్నాడు రిజిస్ట్రారాఫీసులో రాజ్యం, రావుగార్ల పెళ్లి పెద్ద దుమారాన్ని లేపింది. రావుగారి కొడుకులు, కోడళ్లు, కూతురు, డబ్బుకోసమే రాజ్యం ముసలాడిని వలలో వేసుకుంది అన్నారు.

కొడుకుమీద ఏమాత్రం నమ్మకంలేని రాజ్యం తల్లీ తండ్రీ 'ఈ వయసుడిగిపోతుంటే దీనికిప్పుడు పెళ్లేమిటి?'' అని తిట్టిపోశారు.

ఎవరేమనుకున్నా రావుగారు రాజ్యం చాలాకాలం తర్వాత హాయిగా, విశ్రాంతిగా నిద్రపోయారా రాత్రి.

ఒకరి చేతిలో మరొకరి చెయ్యి.

ఆ స్పర్శలో ఆవేశంలేదు.

కోరిక లేదు.

నులివెచ్చని స్పర్శ. ఏదో భద్రతాభావం.

భవిష్యత్తు గురించి ఇద్దరికీ ఇప్పుడు దిగులు లేదు. ఎందుకంటే వాళ్లిద్దరి మనసులు ఆర్ద్రమై వున్నాయి.

నిశీధి నిశ్శబ్దంగా వుంది.

ప్రతి మనిషికీ ఒకతోడు అవసరం.

ఆ తోడుగా తన అవసరం ఉన్నవాళ్లని ఎంచదుకుంటే తప్పేముంది. అది రాజ్యం మనసు.

జీవితంలో ఒక్క క్షణమైనా తనకోసం

స్పందించగల మనిషి కావాలి. అది రావుగారి కోరిక.

తృప్తిగా నిద్రలేచిన రాజ్యం కళ్ళకి రావుగారు సాక్షాత్తు భగవంతునిలా కనిపించారు.

మంగళసూత్రాలు కళ్ళకద్దుకుని ఆయన నుదుటిపై ప్రేమగా చుంబించింది.

ఐస్‌లా తగిలింది.

రాజ్యం అచేతనంగా అక్కడే కూలబడి పోయింది.

ఎదురింట్లో పంజరంలో చిలక తెగ గోలచేస్తోంది. రెండురోజుల క్రితం అది తప్పించుకుని పోయింది. ఎలా పట్టుకున్నారో ఎక్కడ మళ్లీ దొరికిందో తెచ్చి మళ్లీ పంజరంలో పెట్టారు. రెండు రోజుల స్వేచ్ఛనిమర్చిపోలేక గింజుకుంటోంది చిలక.

○ ● ○

